క్లుప్తంగా

ఏడుగురు 1998 డీఎస్సీ అభ్యర్థుల నియామకం


అప్పారావు

మాకవరపాలెం: గత ప్రజా సంకల్ప యాత్రలో ప్రస్తుత సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు మండలం లోని 1998 డీఎస్సీ క్వాలిఫైడ్ అభ్యర్థులు ఏడుగురికి ఉపాధ్యాయ కొలువులు లభించాయి. ఈ మేరకు గురువా రం ఉమ్మడి విశాఖ జిల్లా కలెక్టర్ మల్లికార్జున నుంచి నియామక పత్రాలు అందుకున్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికల హామీని నిలబెట్టుకున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి వీరంతా కృతజ్ఞత లు తెలిపారు. ఉద్యోగాలు పొందిన వారిలో మాకవరపాలెం నుంచి రుత్తల సీతయ్యదొర, రామచంద్రరావు, పందిరి శ్రీనివాసరావు, తూటిపాల నుంచి ఎస్.వి.గోపాల్, బూరుగుపాలెం నుంచి రుత్తల తాతీలు, భీమబోయిన పాలెం నుంచి బి.సత్యనారాయణ, పెద్దిపాలెం నుంచి పైల చిన్నబ్బాయి ఉన్నారు.

రోలుగుంట: మండలానికి చెందిన ఎస్.కొత్తూరు పంచాయతీ శివారు మునిపల్లికి చెందిన పట్టిమ అప్పారావు ఎస్జీటీ ఉపాధ్యాయుడిగా ప్రభుత్వం నుంచి నియామక ఉత్తర్వులు అందుకున్నారు. గత ప్రభుత్వాలు చేయని సాహసం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేశారని, దాంతో 1998 క్వాలిఫైడ్ అభ్యర్థుల జీవితాల్లో వెలుగులు నింపారని ఆనందం వ్యక్తం చేశారు. సీఎం రుణపడి ఉంటానన్నారు.

స్వచ్ఛంద సంస్థల సహకారంతో గ్రామాల అభివృద్ధి


ట్యాప్ నీరు విడుదల చేస్తున్న సర్పంచ్ శిరీష, దాతలు

నాతవరం: గ్రామాలు మరింతగా అభివృద్ధి చెందాలంటే స్వచ్ఛంద సంస్థలు సహకారాలు అందించాలని సర్పంచ్ పైల శిరీష తెలిపారు. చెర్లోపాలెం పంచాయతీలో ఎఫ్ఎంసీ, కమ్యూనిటీ డెవలప్‌మెంటు ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.10 లక్షలతో నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంటును శుక్రవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పంచాయతీ శివారు పార్వతీపురం, సీతారాంపురం, లక్ష్మీపురం గ్రామాల్లో ఎమ్మెల్యే గణేష్ సహకారంలో జల్‌జీవన్ మిషన్ పథకం కింద ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేశామన్నారు. ఎఫ్ఎంసీ డీజీఎం ప్రవీణ్‌రెడ్డి, ఫౌండేషన్ రీజనల్ మేనేజరు కె.శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ జిల్లా కమిటీ సభ్యుడు మాకిరెడ్డి వెంకటరమణ, పంచాయతీ కార్యదర్శి శేషు, ఫౌండేషన్ ప్రతినిధులు ఉమ, కుమార్, రాజేష్, శ్రీనివాస్ సంగమేష్ పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు


అన్నసమారాధనలో పాల్గొన్న భక్తులు

రావికమతం: కొత్తకోట అయ్యప్ప స్వామి ఆలయంలో శుక్రవారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి జన్మదినం సందర్భంగా మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా భక్తుడు గెడ్డం సూరిబాబు, ఇతర భక్తుల సహకారంతో ఆలయం వద్ద అన్నసమారాధన ఏర్పాటు చేశారు.

సేవా కార్యక్రమాలు అభినందనీయం


చీరలు, బియ్యం అందిస్తున్న సర్పంచ్ ఎరుకునాయుడు, మాణిక్యం

కె.కోటపాడు: శిలపరశెట్టి నూకరత్నం ఏడో వర్ధంతి సందర్భంగా ఏటా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండటం అభినందనీయమని సర్పంచ్ దాడి ఎరుకునాయుడు, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ శిలపరశెట్టి బాబి తెలిపారు. శుక్రవా రం చౌడువాడలో నూకరత్నం భర్త మాణిక్యం 60 మంది పేద మహిళలకు బియ్యం, చీరలు, దుప్పట్లతో పాటు ఒక్కొక్కరికి రూ.50 చొప్పున పంపిణీ చేశారు. ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగి సురభి రంగారావు, డెయిరీ డైరెక్టర్ సుందరపు గంగాధర్, పాల సంఘం అధ్యక్షుడు కోమార వెంకటరమణ, ఆకుల సాయిప్రసాద్, గాడి సోమునాయుడు పాల్గొన్నారు.


నాతవరంలో నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ, ఎంపీడీవో


అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే గణేష్


జేడీపేటలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న వైస్ ఎంపీపీ రాజారామ్


బుచ్చెయ్యపేట: శింగవరంలో అంబేడ్కర్ విగ్రహం ప్రారంభిస్తున్న దృశ్యం

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి

డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు


మాకవరపాలెం: బూరుగుపాలెంలో నివాళులర్పిస్తున్న ఎంపీపీ సత్యనారాయణ


బుచ్చెయ్యపేట: రాజాంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు, ప్రజలు


తారువ క్యాంప్ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

దేవరాపల్లి: రాజ్యాంగ నిర్మాత డాక్టరు బీఆర్. అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. తారువ క్యాంప్ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఆయన ఘన నివాళులర్పించారు. నేటి యువత అంబేడ్కర్‌ను స్ఫూర్తిగా తీసుకుని ఆయన కలలు సాకారానికి కృషి చేయాలని సూచించారు. బోయిలకింతాడలో వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు బూరె బాబూరావు, వేచలంలో జెడ్పీటీసీ కర్రి సత్యం, అంబేడ్కర్ విగ్రహాలకు ఘన నివాళులర్పించారు. తెనుగుపూడి గురుకుల విద్యాలయంలో ప్రిన్సిపాల్ సిహెచ్. రవీంద్రనాథ్, పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఉల్లి శ్రీను అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు.

అంబేడ్కర్ ఆశయ సాధనకు పాటు పడాలి: ప్రభుత్వ విప్ ధర్మశ్రీ

రావికమతం: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ చదువు సమీకరించు పోరాడు అనే నినాదం అభివృద్ధికి మార్గమని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు. శుక్రవారం కొత్తకోటలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఆయన ఘన నివాళులర్పించారు. జెడ్.కొత్తపట్నంలో అంబేడ్కర్ విగ్రహానికి తహసీల్దార్ మహేశ్వరరావు, కొత్తకోట అంబేడ్కర్ నగర్‌లో ఎస్ఐ విభీషణరావు ఈ కార్యక్రమం నిర్వహించారు.

నర్సీపట్నం: స్థానిక క్యాంపు కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ చిత్రపటానికి ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ పూలమాల వేసి నివాళులర్పించారు. అణగారిన వర్గాల కోసం నిరంతరం శ్రమించిన మహనీయుడు అంబేడ్కర్ అని కొనియాడారు.

ఎంపీపీ సుర్ల రాజేశ్వరి, మున్సిపాలిటీ సచివాలయ కన్వీనర్ తమరాన అప్పలనాయుడు, పార్టీ నాయకులు సుర్ల చంద్రశేఖర్, నిర్జోగి శ్రీనివాసరావు, సుర్ల నాయుడు పాల్గొన్నారు.

చోడవరం/రూరల్: గాంధీ గ్రామంలో అంబేడ్కర్ విగ్రహానికి ఎంపీపీ గాడి కాసు, సర్పంచ్ గాడి అప్పారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గోవాడలో మార్కెట్ కమిటీ చైర్మన ఏడువాక సత్యారావు, చోడవరం వాకర్స్ క్లబ్‌లో క్లబ్ అధ్యక్షుడు ఓరుగంటి రాంబాబు కన్నంపాలెంలో వైస్ ఎంపీపీ బైన కుమారి ఈశ్వరరావు అంబేడ్కర్ విగ్రహాలకు నివాళులర్పించారు.

మాకవరపాలెం: అంబేడ్కర్ జయంతి సందర్భంగా మాకవరపాలెంలో భారీ అన్నసమారాధన నిర్వహించారు. బూరుగుపాలెంలో ఎంపీపీ రుత్తల సత్యనారాయణ, తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా అంబేడ్కర్ విగ్రహానికి తహసీల్దార్ ప్రసాదరావు, రెల్లి హక్కుల పోరాట సమితి నేతలు, బీజేపీ నాయకులు, తామరంలో తూర్పుకాపు సంఘ మండల అధ్యక్షుడు హరిబాబు, సర్పంచ్ చెల్లారత్నం, మాకవరపాలెంలో ఎస్ఐ రామకృష్ణారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కె.కోటపాడు: చౌడువాడలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు ఈర్లె అనురాధ నివాళులర్పించారు. పార్టీ నాయకులు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

మాడుగుల/రూరల్: స్థానిక బస్టాండ్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఎంపీపీ వేమవరపు రామధర్మజ నివాళులర్పించారు. సత్యవరంలో సర్పంచ్ జెర్రిపోతుల నాగమణి, ఎంపీటీసీ తలారి అప్పారావు, అంబేడ్కర్ సంఘం సభ్యులు వేపాడ రాజేష్, కాళ్ల వరహాలబాబు, కాళ్ల రాజబాబు ఈ వేడుకలు నిర్వహించారు. జమ్మాదేవిపేటలో వైస్ ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకట రాజారామ్, సర్పంచ్ కొసిరెడ్డి కృష్ణమూర్తి అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలతో శ్రద్ధాంజలి ఘటించారు.

రోలుగుంట: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం అప్పారావు, ఉపాధ్యాయ సిబ్బందితో కలసి అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బీబీపట్నంలో అంబేడ్కర్ విగ్రహానికి కన్నడ చలనచిత్ర నటుడు, వైఎస్సార్‌సీపీ యువజన నాయకుడు గొంది సిద్ధూ ఈ కార్యక్రమం నిర్వహించారు.

గొలుగొండ: మండలంలోని గొలుగొండ, అమ్మపేట, కొత్తమల్లంపేట, చీడిగుమ్మల తదితర గ్రామాల్లో అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. ఏఎల్‌పురంలో ఎస్సీ సెల్ విభాగం జిల్లా అధ్యక్షురాలు లోచల సుజాత, జోగుంపేటలో మాజీ జెడ్పీటీసీ చలపతిరావు, గొలుగొండలో సర్పంచ్ కసపల్లి బుజ్జి ఈ కార్యక్రమం నిర్వహించారు.

నాతవరం: బుచ్చెంపేటలో అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆటలు పోటీలు నిర్వహించారు. సరుగుడులో ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి, నాతవరంలో జెడ్పీటీసీ కాపారపు అప్పలనర్స, ఎంపీడీవో లోకుల యాదగిరీశ్వరరావు, సర్పంచ్ గొలగాని రాణి, గన్నవరంలో వైస్ ఎంపీపీ పైల సునీల్, చమ్మచింతలో వైస్ ఎంపీపీ మైనం శ్రీనాగగోపి అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.


బోయిలకింతాడలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బూరె బాబూరావు

చీడికాడ: స్థానిక అంబేడ్కర్ విగ్రహానికి ఎంపీపీ కురచా జయమ్మ, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు గొల్లవిల్లి రాజుబాబు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఖండివరం, అప్పలరాజుపురం, జైతవరం, తదితర గ్రామాల్లో అంబేడ్కర్ జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు యర్రా అప్పారావు, యువజన విభాగం అధ్యక్షుడు గొల్లవిల్లి స్వామినాయుడు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తాడి సాగర్ పాల్గొన్నారు.

బుచ్చెయ్యపేట: ఎల్. శింగవరంలో నూతన అంబేడ్కర్ విగ్రహాన్ని తహసీల్దార్ అంబేడ్కర్, కొత్తకోట సీఐ సైయ్యద్ ఇలియాస్ మమమ్మద్, మాల మహానాడు అధ్యక్షుడు పి.వి. రావు, మండలాధ్యక్షుడు బండి ఈశ్వరరావు, ప్రధాన కార్యదర్శి రెల్లి మహేష్ ప్రారంభించారు. వడ్డాది, రాజాం, బుచ్చెయ్యపేట తదితర గ్రామాల్లో అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. ఎంపీపీ దాకవరపు నాగేశ్వరిదేవి, జెడ్పీటీసీ దొండా రాంబాబు, మండలాధ్యక్షుడు కె. అచ్చింనాయుడు, వైస్ ఎంపీపీలు దొండా లలితానారాయణమూర్తి, గొంపా చినబాబు, ఎస్. కుమారస్వామి, ఎంపీడీవో సువర్ణరాజు పాల్గొన్నారు.


కొత్తకోటలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ


రోలుగుంట పాఠశాలలో ఉపాధ్యాయుల నివాళి


గొలుగొండ: ఏఎల్‌పురంలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

అగ్నిమాపక సిబ్బంది సేవలు ఎనలేనివి

అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభోత్సవంలో చైర్‌పర్సన్ ఆదిలక్ష్మి


పరికరాలు పరిశీలిస్తున్న చైర్‌పర్సన్ ఆదిలక్ష్మి


అమరులకు నివాళులర్పిస్తున్న సర్పంచ్, సిబ్బంది

నర్సీపట్నం: అగ్నిమాపక సిబ్బంది సేవలు వెలకట్టలేవని మున్సిపల్ చైర్‌పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి అన్నారు. అగ్నిమాపక వారోత్సవాలను శుక్రవారం ఆమె జెండా ఊపి ప్రారంభించారు. ముందుగా విధి నిర్వహణలో అమరులైన అగ్నిమాపక సిబ్బందికి ఫైర్ ఆఫీసర్ పి.ఎ.స్వామితో కలిసి నివాళులర్పించారు. ఫైర్ ఆఫీసర్ పి.ఎ.స్వామి మాట్లాడారు. శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ అర్జున్ వెంకట్రావు, ఏఎంసీ డైరెక్టర్ శారద, కణితి అన్నపూర్ణ, గంటా లలిత, ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

చోడవరం రూరల్: అగ్నిమాపక వారోత్సవాలను స్థానిక సర్పంచ్ బండి నూకాలమ్మశ్రీను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక దళ అధికారి పి.వి.రామస్వామి మాట్లాడుతూ ఈ ఏడాది తమ కార్యాలయానికి 64 అగ్నిప్రమాద సమాచార కాల్స్ రాగా, రూ. 38.5 లక్షల మేర ఆస్తి నష్టం వాటిల్లగా, రూ.1.50 కోట్ల ఆస్తి సంరక్షించామన్నారు. వీటిలో పది రెస్క్యూ కాల్స్ ఉన్నట్టు వివరించారు.

మాడుగుల: స్థానిక అగ్నిమాపక కేంద్రంలో వారోత్సవాలను ఎంపీపీ వేమవరపు రామధర్మజ తెలిపారు. ప్రారంభించారు. ఫైర్ అధికారి వి.రాజేశ్వరరావు, వైఎస్సార్ పట్టణాధ్యక్షుడు బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, సిబ్బంది కృష్ణ, జె.శ్రీను పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ

కె.కోటపాడు: లంకవానిపాలెంలో ఉపాధి వేతనదారులకు శుక్రవారం గ్రామ సర్పంచ్ వేచలపు దొరబాబు మజ్జిగ, బిస్కెట్లను పంపిణీ చేశారు. వేసవి ఉష్ణోగ్రతలతో వడదెబ్బకు గురికాకుండా ఇక్కడ చెరువులో పూడికతీత పనులకు హాజరవుతున్న 130 మంది వేతనదారులకు వీటిని అందించినట్లు సర్పంచ్ తెలిపారు.

బ్రెయిన్‌ట్యూమర్ బాధితురాలికి ధర్మశ్రీ భరోసా

రూ.10 వేల పింఛన్ మంజూరు చేయాలని అధికారులకు ఆదేశం


పింఛన్ మంజూరుపై ఫోన్లో అధికారులతో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ

రావికమతం: 'అయ్యా.. మా కుమార్తె పూడి హారిక బ్రెయిన్‌ట్యూమర్‌తో బాధపడుతోంది. చికిత్సకు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాం. రూ.10 వేల పింఛన్ మంజూరు చేయించి ఆదుకోవాలి' అని ఆమె తల్లి అరుణ ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీకి మొర పెట్టుకుంది. దానికి ఆయన తక్షణమే స్పందించి అక్కడికక్కడే అధికారులతో ఫోన్లో మాట్లాడారు. బాధితురాలికి పింఛన్ వెంటనే మంజూరు చేయాలని ఆదేశించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కొత్తకోటలో శుక్రవారం రెండో రోజు ఆయన ఇంటింటికీ వెళ్లగా ఈ ఘటన ఆవిష్కృతమైంది. ఇందులో భాగంగా ఆయన ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా, ఎవ్వరైనా లంచాలు అడుగుతున్నారా, ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వలంటీర్లు వచ్చి నేరుగా ఇంటికే వచ్చి ఇస్తున్నారు బాబూ అంటూ చిరునవ్వుతో పలువురు సమాధానమిస్తూ సాదరంగా ఆహ్వానించారు. కాలనీల్లో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేక ఇబ్బందులు పడుతున్నామని, వాటిని నిర్మించాలని పసుపులేటి రాము విన్నవించాడు. వాటి నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. తమకు ఇళ్లు మంజూరు చేయాలని తంగేటి రాజులమ్మ, నూకమ్మ, బత్తిన ఉమా శంకర్ మొరపెట్టుకోగా, అధికారులతో మాట్లాడి వారికి ఇళ్లు మంజూరు చేయించారు. ఎంపీపీ పైల రాజు, తహసీల్దార్ మహేశ్వరరావు, ఎంపీడీవో వెంకన్నబాబు, వైస్ ఎంపీపీ దంట్ల వెంకటరమణ, భవానీప్రసాద్, డీసీఎంఎస్ డైరెక్టర్ సత్యదేవ, జెడ్పీటీసీ భర్త తలారి ఆదిమూర్తి, కొత్తకోట సర్పంచ్ కోన లోవరాజు, ఉప సర్పంచ్ పందల దేవా, నాయకులు శీలం శంకర్రావు, కొత్తకోట ఎంపీటీసీలు కుంచా లక్ష్మి, పూడి దేవా, పైల చినమ్ములు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రానికి సీలింగ్ ఫ్యాన్ అందజేత


అంగన్‌వాడీ కేంద్రానికి సీలింగ్ ఫ్యాన్‌ను అందిస్తున్న అనురాధ

కె.కోటపాడు: చౌడువాడ అంగన్‌వాడీ కేంద్రానికి జెడ్పీటీసీ అనురాధ శుక్రవారం సీలింగ్ ఫ్యాన్ అందించారు. ఫిబ్రవరి 9న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సీలింగ్ ఫ్యాన్ అందిస్తానని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు తెలిపారు. ఆ మేరకు కార్యకర్త జగదీశ్వరికి అందించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి దాట్ల శివాజీరాజు, వైస్ ఎంపీపీ రొంగలి సూర్యనారాయణ, ఎంపీటీసీ ఏటుకూరి రాజేష్, రాజి శ్రీనివాసరావు, ఆకుల సాయి ప్రసాద్, వార్డుమెంబర్లు చల్లా సురేష్, గోవిందరావు, రామునాయుడు పాల్గొన్నారు.

భూ రీసర్వేలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

వీఆర్వోల పనితీరుపై నర్సీపట్నం ఆర్డీవో జయరాం ఆగ్రహం


సూచనలు చేస్తున్న ఆర్డీవో హనుమంత వెంకట జయరాం

నాతవరం: భూ రీసర్వే విషయంలో వీఆర్వోలు నిర్లక్ష్యం చేస్తే ఇంటికి పంపించడం ఖాయమని, ఈ విషయంలో ఎలాంటి సందేహం లేదని నర్సీపట్నం ఆర్డీవో హనుమంత వెంకట జయరాం హెచ్చరించారు. ఆయన శుక్రవారం చమ్మచింత పంచాయతీ శివారు పాట్టినాగన్నదొరపాలెంలో రైతుల సందేహాలపై ఆర్డీవో అవగాహన కల్పించారు. రాళ్లు వేసే భూములు సరిహద్దులను స్వయంగా నడిచి పరిశీలించారు. క్షేత్రస్థాయిలో గుర్తించిన లోటుపాట్లపై రెవెన్యూ సిబ్బందికి వివరించారు. తర్వాత తహసీల్దార్ కార్యాలయంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. వీఆర్వోల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం మాట్లాడుతూ రెవెన్యూ డివిజన్‌లో మొదటి విడత కింద 50 రెవెన్యూ గ్రామాల్లో రీసర్వే చేసి సర్వే రాళ్లను ఏర్పాటు చేశామన్నారు. రెండో విడత కింద 111 రెవెన్యూ గ్రామాల్లో వేస్తున్నామన్నారు, ఇంతవరకు 46పైగా రెవెన్యూ గ్రామాల్లో పూర్తి చేశామన్నారు. రోజూ మూడు మండలాల్లో పర్యటించి సర్వే చేసిన గ్రామాల్లో జిరాయితీ, ప్రభుత్వ భూములు సరిహద్దు లో రాళ్లు వేస్తున్నామన్నారు. డివిజనల్ ఇన్‌స్పెక్టరు ఆఫ్ సర్వేయరు వెంకటరమణ, తహసీల్దార్ పి.కనకారావు, డిప్యూటీ తహసీల్దార్ చైన్లు, వైస్ ఎంపీపీ మైనం శ్రీనాగగోపి, సర్పంచ్ వెలకాడ కొండబాబు, ఉప సర్పంచ్ అప్పన దివాణం, ఉపాధి ఏపీవో చిన్నారావు, సర్వేయరు విజయకుమార్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా జిల్లా స్థాయి ఎడ్లబళ్ల పందేలు

మాడుగుల రూరల్: కె.జె.పురంలో జిల్లా స్థాయి ఎడ్లబళ్ల పరుగు పోటీలు విశేషంగా ఆకట్టుకున్నాయి. శుక్రవారం ఇక్కడ గంగాలతల్లి తీర్థం సందర్భంగా ఈ పోటీలు నిర్వహించారు. ఇందులో విజేతగా పాచిల శ్రీను ఎడ్లబండి నిలిచింది. ప్రథమ బహుమతిగా రూ.10,116, ద్వితీయ బహుమతిగా కె.ఎల్.బి.పట్నానికి చెందిన చిరికి పైడినాయుడు ఎడ్ల జతకు రూ.8,116, తృతీయ బహుమతిగా కె.జె.పురానికి చెందిన కోయిలాడ మోహన్ ఎడ్ల జతకు రూ.6,116, నాల్గో బహుమతిగా వావిలపాడు ఎడ్ల జతకు రూ.4,116, ఐదో బహుమతి లెక్కలవానిపాలెం ఎడ్ల జతకు రూ.2,116 విరాళ దాతలు, ఉత్సవ కమిటీ సభ్యులు ప్రదానం చేశారు మధ్యాహ్నం అన్నసమారాధన, సాయంత్రం స్థానిక మహిళలతో కోలాట ప్రదర్శన ఏర్పాటు చేశారు.

పంచాయతీల అభివృద్ధే లక్ష్యం


మాట్లాడుతున్న ఎంపీపీ రామధర్మజ

నాతవరం: గ్రామసభలతోనే పంచాయతీల అభివృద్ధి సాధ్యమని ఎంపీడీవో లోకుల యాదగిరీశ్వరరావు తెలిపారు. మండంలోని పలు గ్రామసభలను శుక్రవారం ఆయన పరిశీలించారు. జెడ్పీటీసీ సభ్యురాలు కాపారపు అప్పలనర్స, సర్పంచ్ గొలగాని రాణి పాల్గొన్నారు.

మాడుగుల/మాడుగుల రూరల్:: గ్రామంలో గతంలో కంటే పారిశుధ్యం మెరుగుపడిందని ఎంపీపీ వేమవరపు రామధర్మజ తెలిపారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం గ్రామసభలో ఆయన మాట్లాడారు. సర్పంచ్ ఎడ్ల కళావతి, ఉప సర్పంచ్ శ్రీనాథు శ్రీనివాసరావు, ఎంపీటీసీలు పొలిమేర విజయలక్ష్మి, కుక్కర మహేశ్వరి, కోఆప్షన్ మెంబరు షేక్ ఉన్నీషాబేగం పాల్గొన్నారు. కేజేపురం గ్రామ సభలో సర్పంచ్ జామి రమణబాబు మాట్లాడారు.

రోలుగుంట: మండలంలోని పలు గ్రామాల్లో షెడ్యూల్ మేరకు పంచాయతీ కార్యదర్శులు శుక్రవారం గ్రామ సభలు నిర్వహించారు. దీనిలో భాగంగా రోలుగుంటలో పంచాయతీ కార్యదర్శి రాజాన రవికిరణ్, సర్పంచ్ కొప్పుల వరలక్ష్మి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఈవోపీఆర్డీ మల్లికార్జునరావు పర్యవేక్షించారు.

దేవరాపల్లి: ఎ. కొత్తపల్లిలో సర్పంచ్ చింతల సత్యవెంకటరమణ, వైస్ ఎంపీపీ బుల్లిలక్ష్మి మాట్లాడారు. ఎం. అలమండ గ్రామ సభలో సర్పంచ్ దాడి జగన్, దేవరాపల్లిలో సర్పంచ్ పెంటమ్మ అధ్యక్షతన గ్రామసభలు జరిగాయి.

చలివేంద్రం ప్రారంభం


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ

చోడవరం: స్థానిక అంబేడ్కర్ భవనం వద్ద చలివేంద్రాన్ని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ ప్రారంభించారు. ముందుగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ధర్మశ్రీ మాట్లాడుతూ అంబేడ్కర్ స్ఫూర్తితో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. అంబేడ్కర్ ట్రస్ట్ ప్రతినిధులు నడుపూరి సన్యాసిరావు, దేముడు మాస్టారు, సర్పంచ్ బండి నూకాలమ్మ శ్రీను, వేచలపు ప్రకాష్, జుంజూరి అప్పారావు, వరప్రసాద్ పాల్గొన్నారు.

వివక్ష లేకుండా సంక్షేమ పాలన

- జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ

రావికమతం: జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. రావికమతంలో మండల సచివాలయ కన్వీనర్ కంచిపాటి జగన్నాథరావు, హైస్కూల్ కమిటీ చైర్మన్ కొశిరెడ్డి ప్రసాద్, గృహసారథులతో కలిసి ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ ఇంటింటికీ వెళ్లి స్టిక్కర్లను అంటించి సంక్షేమ పథకాల గురించి వివరించారు.

కె.కోటపాడు: ప్రజలకు మేలు చేసేలా సీఎం జగన్ పాలన అందిస్తున్నారని వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు, జెడ్పీటీసీ ఈర్లె అనురాధ తెలిపారు. చౌడువాడ, పాచిలవానిపాలెం, మల్లంపాలెం గ్రామాల్లోఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

మాడుగుల రూరల్: ఎం. కోటపాడులో ఏఎంసీ చైర్మన్ శానాపతి కొండలరావు ఇంటింటికి తిరిగి సంక్షేమ లబ్ధిని వివరించారు. ఉప సర్పంచ్ శానాపతి గంగాధర్, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

దేవరాపల్లి: వేచలంలో శుక్రవారం జెడ్పీటీసీ కర్రి సత్యం ప్రతీ ఇంటికి వెళ్లి గత టీడీపీ ప్రభుత్వానికి, ప్రస్తుత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి తేడాను వివరించారు. ఇళ్లకు స్టిక్కర్లను అతికించారు.

గొలుగొండ: సర్పంచ్ పత్తి రమణ ఆధ్వర్యంలో పుత్తడిగైరంపేటలో జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు ప్రతీ ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాల గురించి వివరించారు.